ఘనంగా సీపీఐ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - రోలుగుంట: పెత్తందారులకు వ్యతిరేకంగా కార్మికులు కర్షకులు పేదోడి పక్షాన నిలబడి నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేసినప్పుడు అరెస్టులు, లాఠీ దెబ్బలకు భయపడకుండా ఎర్రజెండా చేత పట్టుకొని సాధించుకోవడమే సీపీఐ లక్ష్యమని జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు అన్నారు. మండలంలో గుర్రాల బైల గదబపాలెం గ్రామంలో సీపీఐ 98వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా అన్నిచోట్ల పతాకావిష్కరణ చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గురుబాబు, మండల కార్యదర్శి ఎమ్.పాదాలు, శాఖ కార్యదర్శి నల్లి పోతురాజు, పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మధురవాడ: భారత కమ్యూనిస్టు పార్టీ 99వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆదివారం నగరంపాలెం ఏరియాలో పార్టీ

అరుణ పతాకాన్ని సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు వి.అప్పలకొండ ఎగరవేశారు. మధురవాడ కార్యదర్శి వి.సత్యనారాయణ మాట్లాడుతూ పేద ప్రజల కోసం నిరంతరం పోరాడే సీపీఐ 98 సంవత్సరాలు పూర్తి చేసుకుని 99వ సంవత్సరంలో అడుగు పెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మధురవాడ ఏరియా నాయకులు ఎం.సంధ్య కుమారి, త్రినాధ్, సావిత్రమ్మ, ఎం.వెంకట అప్పారావు, బబ్బులు వెంకటరమణ, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత కమ్యూనిస్టు పార్టీ అని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసరావు అన్నారు. సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా

సుజాతనగర్ సమీపంలోని బర్డన్ నగర్, గిరిప్రసాద్ నగర్, వేపగుంట పెందుర్తిలో ఆయన పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో శ్రీనివాసరావు మాట్లాడుతూ దున్నేవాడికే భూమి ఇల్లు లేని వారికి ఇల్లు కల్పించాలని లక్ష్యంతో సీపీఐ ఆవిర్భవించిందని ఆ తర్వాత స్వాతంత్ర ఉద్యమం, జై ఆంధ్ర, విశాఖ ఉక్కు తదితర ఉద్యమాలలో కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేస్తున్నది కమ్యూనిస్టులు మాత్రమేనని శ్రీనివాసరావు స్పష్టం చేశారు. సంస్కరణల పేరుతో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజలపై మోయలేని భారాలు మోపుతుంటే, వాటిని రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం తూచా తప్పకుండా అమలు చేస్తుందని మండిపడ్డారు.

టాయిలెట్, శానిటేషన్ ఎక్స్ పో

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: జీవీఎంసీ కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ ఆదేశాల మేరకు ప్రజారోగ్యం, పారిశుధ్యం మెరుగుదల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. స్వచ్ఛ భారత్ మిషన్ ప్రారంభించిన క్లీన్ టాయిలెట్ క్యాంపెయిన్‌లో భాగంగా జీవీఎంసీ, క్రెడాయ్ వైజాగ్‌తో కలిసి 23, 24, 25 తేదీల్లో "టాయిలెట్, శానిటేషన్ ఎక్స్ పో"ని నగరంలో గల గాదిరాజు ప్యాలస్‌లో నిర్వహిస్తోంది. ఆదివారం జీవీఎంసీ అదనపు కమిషనర్ డా. వి.ఎస్.రావు, చీఫ్ ఇంజనీర్ రవికృష్ణంరాజు ఎక్స్ పోను సందర్శించారు. ఈ ఎక్స్ పోలో ఆవిష్కరణలు, పబ్లిక్ టాయిలెట్ డిజైన్‌లు, ప్రజారోగ్యం, భద్రత, పరిశుభ్రతను ప్రోత్సహించే ఉత్పత్తులను ప్రదర్శించారు. ముంబై, చెన్నై, ఢిల్లీ, హైదరాబాద్, విజయనగరం నుండి డిజైనర్లు ఆవిష్కర్తలు ఎక్స్ పోలో తమ పనితనాన్ని ప్రదర్శించారు. ముంబైలోని మ్యాడ్(ఇ), హెచ్ఎల్ఎల్ లైఫ్‌కేర్, వాట్సాన్, రోసారి, నేచర్సాని, అర్బన్ లూ

ఫౌండేషన్, ఆయుష ప్యాడ్స్ వంటి విజయవంతమైన ఇన్నో వేటర్‌లు ఎక్స్ పోలో పాల్గొన్నారు. ఈ ఈవెంట్‌ను నగర నాయకులు, డెవలపర్‌లు, కన్సల్టెంట్‌లు ప్రజారోగ్యం పారిశుధ్య రంగ ఔత్సాహికులు ఎంతో అభినందిస్తున్నారని అదనపు కమీషనర్, చీఫ్ ఇంజనీర్ తెలిపారు. ఈ ఎక్స్ పోలో జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ ఎకో-వైజాగ్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను తన ఇంటరాక్షన్ సెషన్‌లో అందజేయనున్నారు.

అధిష్టానం ఆదేశిస్తే పాడేరులో పోటీకి సిద్ధం

విశాలాంధ్ర - జి.మాడుగుల: జనసేన అధినేత ఆశయాలను పాటిస్తూ యువతలో, గ్రామాలలో చైతన్యం తీసుకు వస్తున్న జనసేన యువ నాయకుడు అంకిత్ ఈ అసెంబ్లీ ఎన్నికలలో పోటీకి సిద్ధమవుతున్నారు. జి.మాడుగుల మండలం కోక్కిరాపల్లి గ్రామానికి చెందిన అంకిత్ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్థాపించిన పార్టీలో ఆది నుండి కార్యకర్తగా పనిచేస్తున్నారు. పవన్ కళ్యాణ్ ఆదేశాలతో పలు ప్రజా సేవ కార్యక్రమాలు చేపట్టడం తోపాటు గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేస్తున్నారు. తాజాగా రాష్ట్రంలో జనసేన, టీడీపీ పొత్తుతో రాజకీయం రసవత్తరంగా మారింది. ఈ నేపథ్యంలో అధిష్టానం ఆదేశిస్తే పాడేరు అసెంబ్లీ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా పోటీకి సిద్ధంగా ఉన్నానని అన్నారు. పొత్తులో భాగంగా జనసేనకు అవకాశం ఇస్తే తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని ఇప్పటికే అధిష్టానానికి దరఖాస్తు చేసినట్టు తెలుస్తుంది.

ప్రేమా స్వరూపి మినిస్ట్రీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు పౌష్టికాహారం కిట్లు పంపిణీ

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని శ్రీరాంపురం గ్రామంలో ఉన్న ప్రేమా స్వరూపి మినిస్ట్రీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పాయకరావుపేట పట్టణంలోని బస్టాండ్ సమీపంలో పూరి గుడిసెలు వేసుకుని ఉన్న పేదలకు, దుర్గా కాలనీలో పేదలకు నెల రోజులకు సరిపడా 50 మంది కుటుం బాలకు పౌష్టికాహారం కిట్లు పంపిణీ చేశారు. అక్కడే నివాసం ఉంటున్న ప్రసాద్ అనే వికలాంగుడికి ప్రతినెల 2000 రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. ట్రస్ట్ చేస్తున్న సేవలకు పేదలు కృతజ్ఞతలు తెలిపారు.

గిరి విద్యార్థినికి సత్కారం

విశాలాంధ్ర - డుంబ్రిగుడ: ఏకలవ్య గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థిని సాయి ప్రీతి ఆర్చరీ విభాగంలో బంగారు పతకాలు సాధించడంతో ఎమ్మెల్యే అభినందించి ఆదివారం సత్కరించారు. అరకులోయ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యార్థిని తల్లితండ్రులను పిలిపించి సత్కరించి అభినందించారు. ప్రైవేటు బడులకు దీటుగా ప్రభుత్వ బడులను ప్రభుత్వం నడిపిస్తుందని ఉన్నత చదువులతోపాటు క్రీడలను ప్రోత్సహి స్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు జానికమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు, వైసీపీ మండల అధ్యక్షుడు మలేశ్వరరావు, మహిళా అభ్యర్థురాలు శాంతి, మండల సీనియర్ నాయకులు కృష్ణారావు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

ఏసుక్రీస్తు మార్గం ఆచరణీయమైనది



విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: ప్రపంచానికి శాంతిని ప్రబోధించిన ఏసుక్రీస్తు మార్గం ఆచరణీయమైనదని, ప్రజలందరూ శాంతి, సామరస్యాలతో సుఖంగా జీవించాలని ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆకాంక్షించారు. క్రిస్టమస్ పర్వదినాన్ని ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో ఘనంగా నిర్వహించు కోవాలని అన్నారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి, క్రిస్టమస్ పండుగ పర్వదినాన్ని ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా జరుపుకోవాలని తెలిపారు.

ఘనంగా హనుమాన్ వ్రతం

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 59వ వార్డు జింక ఆంజనేయస్వామి దేవస్థానంలో ఆదివారం సర్వ మానవ కళ్యాణార్థం లక్ష నాగవల్లి దళార్చన (తమల పాకుల), సింధూర అర్చనతో శ్రీ హనుమాన్ వ్రతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ గంట్యాడ కృష్ణమూర్తి, సభ్యుల ఆహ్వానం మేరకు పశ్చిమ నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్య క్రమంలో స్థానిక కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలంధ్ర - అచ్యుతాపురం: పేద ప్రజలకు అండగా ఉండేందుకు బ్రాండిక్స్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు బ్రాండిక్స్ ఇండియా పార్ట్ నర్ దొరస్వామి అన్నారు. ఆదివారం బ్రాండిక్స్ తన ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో 250 మందికి ఉచితంగా కంటి అద్దాలను అందించి, మిగతా 117 మందికి మందులు అందజేశారు. 25మందికి కేటరాక్ట్ సర్జరీ చేయించుకోవాలని వైద్యులు సూచించారు.

రాష్ట్రస్థాయి నృత్య ప్రదర్శనలో కేజీబీవీ విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర - పద్మనాభం: మండలం నేలతేరు గ్రామంలో కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో విద్యార్థులు 21, 22వ తేదీల్లో భోపాల్‌లో జరిగిన జాతీయ స్థాయి నిత్య ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రత్యేక అధికారి చంద్రకళ తెలిపారు. ఇటీవల విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి బాలరంగ్ నృత్య ప్రదర్శనలో ప్రతిభ కనబరిచారు. సమగ్ర శిక్షణ ఏపీసీ బి.శ్రీనివాసరావు, జీసీడీఓ ఎస్కే కలిసా బేగం, బాల రంగ్ కోఆర్డినేటర్ శారదా దేవి ఆధ్వర్యంలో విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రకళ, ఉపా ధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

ట్వింకిల్ విద్యానికేతన్‌లో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - పెదగంట్యాడ: ట్వింకిల్ విద్యానికేతన్‌లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిపారు. విద్యార్థులు క్రిస్మస్ పాటలకు డాన్సులు వేసి పాటలు పాడారు. పిల్లలు విచిత్ర వస్త్రధా రణతో ఆట పాటలతో అలరించారు. క్రిస్మస్ చెట్లతో విద్యార్థులు తరగతి గదులను అలంకరించారు. కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ బి.శాంతి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత లేని పనులు...

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం జంక్షన్‌లో జీఎస్ఎన్ ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న రహదారిపై గొయ్యి వలన వాహనదారులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. విజయనగరం, శ్రీకాకుళం ప్రయాణాలు సాగించాలంటే ఈ రోడ్డే ఆధారం. రాత్రి వేళలో అయితే పరిస్థితి మరి దారుణంగా ఉంటుంది. చిన్నపాటి రోడ్డు సమస్యను కూడా పరిష్కరించకుండా అధికారులు మొండికేస్తు న్నారు. కొన్ని రోజుల క్రితమే గొయ్యిపైన సిమెంట్ దిమ్మ వేసిన కొన్ని రోజులకే పాడైపోయింది. అసలు పనిలో నాణ్యత లోపమా అధికారులు నిర్లక్ష్యమా అన్నట్లుగా ఉంది. ఈ సమస్యను స్థానిక పంచాయతీ కార్యదర్శి వద్ద ప్రస్తావించగా మాకు సంబంధం లేదు నేషనల్ హైవే వారు చేయవలసిన పని అని ముఖం చాటేస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే రోడ్లో సమస్యను పంచాయతీ అధికారులు గాని, నేషనల్ అధికార్లు గాని ఎవరో

అధికారులు నిర్లక్ష్యమా... పాలకుల వైఫల్యమా..?

ఒకరు పరిష్కారం చేయాలని ప్రజలు వాపోతున్నారు. ఈ గొయ్యి వలన అనేక ప్రమాదాలు జరుగుతున్న ప్పటికీ అటు పాలకులు, అధికారులలో ఎటువంటి చలనం లేదు. నాణ్యత లేని పనులతో ప్రజలను మోసం చేస్తు న్నారని వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని సమస్యను పరిష్కారం చేసి ప్రమాదాల బారి నుండి విముక్తి కల్పించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

దేశపాత్రునిపాలెంలో ఆగని అక్రమ నిర్మాణాలు

పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు

విశాలాంధ్ర - పరవాడ: జీవీఎంసీ 79వ వార్డు పరిధి దేశ పాత్రునిపాలెంలో అక్రమ కట్టడాలు యథేచ్ఛగా జరుగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరె త్తినట్లు వ్యవహరిస్తున్నారు. సచివాలయాల సమీపంలోనే అనుమతులు లేని నిర్మాణాలు జరగడంతో పాటు అనధికార లే అవుట్లు పుట్టగొడు గుల్లా పుట్టుకొస్తు న్నాయి. వాటిపై సచివాలయ ప్లానింగ్ సెక్రటరీలకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రస్తుతం స్థానిక సచివాలయం సమీపంలో గాజువాక-యలమంచిలి ప్రధాన రహదారి పక్కనే తెర చాటున భారీ అనధికార షెడ్లు నిర్మాణం జరుగుతోంది. సమీపంలోనే ఇటీవల మరో రెండు షెడ్లు నిర్మాణాలు కూడా జరిగిపోయాయి. అలాగే దేశపాత్రునిపాలెం హైస్కూల్ ఎదురుగా మరో అనధికార నిర్మాణం జరుగుతోంది. సుబ్రహ్మణ్య నగరం లే అవుట్ 1లో విద్యుత్ టవర్ లైన్ కింద ఓ అనధికార షెడ్ నిర్మాణం జరిగింది. సాయినగర్ కాలనీలో హై టెన్షన్ విద్యుత్ లైన్ కింద అనుమతుల పేరుతో మరో నిర్మాణం జరుగు తోంది. మరి దీనికి అనుమతులు ఎలా ఇచ్చారో ఇచ్చిన అధికారులకే తెలియాలి. అలాగే అనధికార లే అవుట్లు కూడా ఎక్కడ బడితే అక్కడ వెలుస్తున్నాయి. సాయి నగర్ కాలనీలో ఓ అనధికార లే అవుట్, దేశపాత్రునిపాలెం సెల్ టవర్ పక్కన మరో అనధికార లే అవుట్ వెలిసింది. వీటిపైనా అధికారులు స్పందించలేదు. శేషాద్రినగర్ సమీపంలో కూడా రెసిడెన్షియల్ అనుమతులు తీసుకుని కమర్షియల్ భవనం నిర్మించినప్పటికీ దానిని కూడా టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టిం చుకోలేదు. ఇవే.. కాదు దేశపాత్రునిపాలెంలో అడుగ డుగునా అను మతులు లేని భవన నిర్మాణాలు జరుగు తున్నప్పటికీ అసలు పట్టించుకోలేదు.

ఈ అక్రమాల్లో టౌన్ ప్లానింగ్ అధికారులకు భారీగానే ముడుపులు ముడుతున్నట్లు ఆరోపణలు లేకపోలేదు. ఉన్నతాధికారులు స్పందించి అనధికార నిర్మాణాలు, లే అవు ట్లను అడ్డుకోవడంతో పాటు జీవీఎంసీ ఆదాయానికి గండికొ డుతున్న టౌన్ ప్లానింగ్ అధికార సిబ్బంది చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అయ్యన్న పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - కె.కోటపాడు: ఈనెల 25వ తేదీన క్రిస్మస్ పండుగ సందర్భంగా ఇక్కడి అయ్యన్న ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శనివారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రీస్తు పుట్టుకను తెలియజేసే పాక, అందులో ప్రదర్శించిన బొమ్మలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యుత్తు దీపాలం కరణలతో ఏర్పాటు చేసిన క్రిస్మస్ ట్రీ చూపరులను కనువిందు చేసింది. ప్రిన్సిపాల్ డైరెక్టర్ నూర్జహాన్ క్రిస్మస్ కేక్ కట్ చేయగా క్రిస్మస్ తాతల వేషధారణలో పలువురు చిన్నారులు కేక్‌ను తోటి చిన్నారులకు పంచారు. అయ్యన్న విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఖాశీం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో విద్యా ర్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు సుమతి, పద్మిని, శ్రావణి, మహాలక్ష్మి, చంద్రకళా, జ్యోతి, సరోజ, హేమ, మున్నీషా, దేవిడ్, సత్యవతి, ధనలక్ష్మి సాయిలక్ష్మి, సమర్పణ, కళ్యాణి, రమణ, ప్రసాద్, రాజు, శివ, సూర్యనారాణ తదితరులు పాల్గొన్నారు.

మహిళా వలంటీర్ అరెస్ట్

జీవీఎంసీ 41వ సచివాలయంలో రూ.49,475 మాయం

విశాలాంధ్ర - పీఎం పాలెం: పింఛన్ సొమ్మును స్వాహా చేసిన సంఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. పీఎంపాలెం 41వ సచివాలయంలో వెల్ఫేర్ సెక్రటరీ ఫించన్ సొమ్మును తన టేబుల్‌పై పెట్టి వాలంటీర్స్ అందజేసే సమయంలో 49,475 రూపాయలు నగదు చోరీ ఘటన డిసెంబర్ 5 తేదీన వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనలో జోన్2 కమిషనర్ కె.కనకమహాలక్ష్మి జోన్ 2 జీవీఎంసీ కార్యాలయానికి 41వ సచివాలయం సిబ్బందిని రప్పించి విచారించగా, తమకు తెలియదు అని నోరు విప్పక పోవటంతో జోన్2 కార్యాలయం నుండి పీఎం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి నగదు చోరీ విచారణ చేయాలని విజ్ఞప్తి చెయ్యటంతో పీఎంపాలెం పోలీస్ స్టేషన్ సీఐ రామకృష్ణ ఆదేశాలతో నేర విభాగం ఎస్ఐ శ్రీనివాస్ సచివాలయం సిబ్బంది ని, వాలంటీర్లను విచారణ చేశారు.

విచారణలో వాలంటీర్ దుర్గ భవాని నేరం అంగీకరించినట్లు తెలిపారు. ఆమెపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి అనంతరం స్టేషన్ బెయిల్‌పై విడుదల చేసారు.

29న వి.టి హైస్కూల్ సూపర్ ప్లాటినం వేడుకలు

30న పూర్వవిద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: వి.టి స్కూల్ ఏర్పాటు చేసి 77 సంవత్సరాలు పూర్తి కావస్తుండడంతో 77 వసంతాల సంబరాలు సూపర్ ప్లాటినం వేడుకలు ఈ నెల 29వ తేదీన ఘనంగా నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వి.ఎన్ రావు తెలిపారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖలోని పాతనగరం వేదికగా 1946లో ప్రారంభించిన వి.టి స్కూల్ గడచిన 77 సంవత్సరాలుగా వేలాది మంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది సమాజానికి అందించిం దన్నారు. తమ పాఠశాలలో చదువకున్న విద్యార్థులు నేడు ప్రపంచ వ్యాప్తంగా, విభిన్న వృత్తుల్లో ఉన్నత స్థానాలలో స్థిరపడటం తమకు అమితమైన సంతోషాన్ని ఇస్తోందన్నారు. నాటి నుంచి నేటి వరకు అత్యుత్తమ ప్రమాణాలతో ప్రజల ఆదరాభిమానాలను పొందుతూ తమ పాఠశాల నాణ్యమైన విద్య అందరికీ చేరువ చేసే దిశగా కృషి చేస్తోందన్నారు. విద్యతో పాటు మంచి వ్యక్తిత్వం, విలువలు, మానవతా దృక్పథాలను పెంపొందిస్తూ విలువైన మానవ వనరులుగా తీర్చిదిద్దే బాధ్యతను నిర్విరామంగా నిర్వహిస్తున్నా మన్నారు. పాఠశాల కరస్పాండెంట్ వి.రమణరావు మాట్లాడుతూ 30వ తేదీన పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులతో అపూర్వ సమ్మేళనం నిర్వహి స్తామన్నారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధా నోపాధ్యా యురాలు పి.లక్ష్మి పాల్గొన్నారు.

కోవిడ్-19 నేర్పిన కార్పొరేట్ పాఠాలపై గ్రంథం

విశాలాంధ్ర - మధురవాడ: కోవిడ్-19 మహ మ్మారి నేప థ్యంలో ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాలలో వచ్చిన మార్పులు, సంక్షోభం నేర్పిన పాఠాలపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సివిల్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తరణ్ దొల్లా రచించిన గ్రంధాన్ని ఆదివారం జరిగిన కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ నాగేంద్రప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రంధ రచయిత డాక్టర్ తరుణ్ మాట్లాడుతూ కోవిడ్-19 నేపథ్యంలో ప్రపంచ దేశాలలో ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థలు కలిసి పనిచేసిన విధానం, ఫలితాలు, వైద్య ఆరోగ్య సదుపాయాలు, రవాణా, కమ్యూనికేషన్ రంగాలు ఏ విధంగా ప్రభావితం అయింది వివరించారు. గీతం సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి డాక్టర్ డి.ముకుంద్ తదితరులు గ్రంధావిష్కరణ కార్యక్ర మంలో పాల్గొని రచయితను అభినందించారు.

పోలమాంబ ఆలయంలో అన్నసమారాధన

విశాలాంధ్ర - భీమిలి: ఎగువపేట మత్స్యకారుల ఆరాధ్య దైవం శ్రీ పోలమాంబ అమ్మవారి నెల పండుగ మహోత్స వములు సందర్భంగా గ్రామాభివృద్ధి సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ పోలమాంబ గుడి ఆవరణలో సుమారు నాలుగువేల మందికి అన్న సమారాధన చేపట్టారు. గ్రామాభివృద్ధి సేవా సంఘం అధ్యక్షులు గంటా నూకరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లిపిల్లి నరసింగరావు, సెక్రటరీ వాసుపల్లి కొండబాబు, కోశాధికారి కొండబాబు, ఆర్గనైజర్ అల్లిపిల్లి అప్పారావు, గౌరవ అధ్యక్షులు మైలపల్లి షణ్ముఖరావు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో అన్నసమారాధన జరిపారు. కార్యక్రమంలో వైసీపీ భీమిలి నియోజకవర్గం ఇన్చార్జి ముత్తంశెట్టి మహేష్, టీడీపీ ఇన్చార్జి కోరాడ రాజబాబు, జనసేన ఇన్చార్జి పంచకర్ల సందీప్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

విశాలాంధ్ర - చింతపల్లి: తాజంగి పంచాయతీ రేగుబయలు గ్రామంలో సిమెంటు రహదారి నిర్మాణ పనులను ఆ పంచాయతీ సర్పంచ్ వంతల మహేశ్వరి పంచాయతీ వార్డు సభ్యుడు కిలో సదాశివతో కలిసి శనివారం ప్రారంభించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు నాలుగు లక్షల రూపాయలతో సుమారు 110 మీటర్ల సిమెంటు రహదారి నిర్మాణ పనులను కొబ్బరికాయ కొట్టి ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకుడు బాబురావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైభోపేతంగా హనుమద్వ్రతం

విశాలాంధ్ర - సింహాచలం: సింహాద్రినాధుని మెట్లమార్గంలో ఉన్న ఉప ఆలయం అయిన హనుమంతుని ఆలయంలో ఈనెల 22 నుండి 24వ తేదీ వరకు జరిగిన శ్రీ హనుమద్వ్రతం వైభవంగా ముగిసింది. ఈఓ ఎస్.శ్రీనివాసమూర్తి ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకస్వాములు గొడవర్తి శ్రీనివాసా చార్యలు, ఇన్‌చార్జ్ ఏఈఓ సమక్షంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, హోమాలు జరిగాయి. ప్రధాన అర్చకులు మాట్లాడుతూ మృగశిరా నక్షత్రం హనుమంతునికి ఇష్టమైనదని, భక్త సులభుడైన హనుమంతుని అనుగ్రహం పొందటానికి దివ్యమైన మార్గం అన్నారు.

వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: ఆయుష్మాన్ భారత్ ఉద్దేశ్యాన్ని ప్రజలందరికీ తెలియజేసేందుకు గాను అన్ని ప్రాంతాల్లో మెగా వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు బీజేపీ గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు తెలిపారు. 87వ వార్డు వడ్లపూడి సామాజిక భవనం వద్ద బీజేపీ కో కన్వీనర్ లక్కరాజు సోంబాబు అధ్యక్షతన మెగా వైద్య శిబిరం నిర్వహించారు. స్ఫూర్తి హెల్త్ అండ్ ఎడ్యుకేషన్, కేఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గాజువాకలో 20 వార్డుల్లో మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్టు నరసింగరావు తెలిపారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు సురేష్, మండల అధ్యక్షులు గూటూరు శంకర్రావు, జిల్లా కార్యదర్శి బొం డా ఎల్లాజీరావు, నాగేశ్వరరావు, కరణం వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో అంగన్వాడీల నిరసన

విశాలాంధ్ర - పెందుర్తి: వేతనాలు పెంచాలి గ్రాడ్యుటీ ఇవ్వాలి పెన్షన్ సదుపాయం కల్పించాలి అన్న డిమాండ్లతో అంగన్వాడీలు చేపట్టిన సమ్మె 13వ రోజు కొనసాగింది. ఆదివారం అంగన్వాడీలు కొవ్వొత్తులతో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. కొవ్వొత్తులు చేపట్టి ర్యాలీ నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అంగన్వాడీలకు యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ షఫీ వుల్లా, సిపిఐ, సిపిఎం నాయకులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా సఫీ మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని మండిపడ్డారు. అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీలను అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మేయర్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి నగర ప్రజలందరికి క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలియజేసారు. నగర ప్రజలందరు ఒకరి పట్ల ఒకరు ప్రేమ, క్షమ, దయ కలిగి ఉండి కలిసి మెలిసి ఆనందముగా ఈ క్రిస్మస్ పండగను జరుపుకోవాలని అందరికీ హృదయపూర్వక క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పండగ నాడు యేసు క్రీస్తు ప్రభు వారి చల్లని దీవెనలు ఈ నగర ప్రజలందరికి కలగాలని ఆమె ఆకాంక్షించారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

గెడ్డల పరిరక్షణకు కృషి చేయాలి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: విశాఖలో సహజసిద్ధమైన నీటి గెడ్డల పరిరక్షణకు ప్రభుత్వం, పౌర సమాజం సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం వుందని గ్రేటర్ విశాఖపట్నం సిటిజన్స్ ఫోరం (జీవిసిఎఫ్) ప్రతినిధులు పేర్కొన్నారు. ఆదివారం విశాఖ పౌర గ్రంధాలయంలో ' విశాఖపట్నంలో నీటి గెడ్డలు సమస్యలు, పరిష్కార మార్గాలు' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. సదస్సులో ప్రముఖ ఆర్కిటెక్ట్ షబ్నం పటేల్ విశాఖలో సహజ నీటి ప్రవాహ వ్యవస్థల సుస్థిర యాజమాన్యం అనే అంశంపై ప్రెజెంటేషన్ ఇచ్చారు. విశాఖలో సహజమైన నీటి కాలువలు (గెడ్డలు) సముద్రంలో కలుస్తాయని ఈ ప్రక్రియ వర్షాల సమయంలో నగర ప్రకృతి దృశ్యాన్ని పొడిగా ఉంచడంలో సహాయపడుతున్నదని చెప్పారు. పెరుగుతున్న జనాభా సాంద్రత, పట్టణీకరణ కారణంగా తుఫాను నీటి కాలువలు సాధారణ వ్యర్థ కాలువలుగా మారాయని అన్నారు. జివిఎంసి చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ నరేష్ కుమార్, మాజీ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.బాలమోహన్

దాస్, జీవిసిఎఫ్ నుండి ప్రతినిధులు, లెఫ్టినెంట్ కల్నల్ ఎకె సుబ్బారావు (అధ్యక్షుడు), సోహన్ హటంగడి (వైస్ ప్రెసిడెంట్), కెప్టెన్ ఎన్.విశ్వనాథన్ (కార్యదర్శి), ఎన్.వి.సుబ్రహ్మణ్యం, కె.కామరాజు, కెప్టెన్ కెఎస్ఎన్ నాయుడు, ఎ.రమేష్, ఎస్.కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

47 ఏళ్లుగా మాడుగుల మిత్ర బృందం సమ్మేళనం

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: వారంతా మాడుగుల జిల్లా పరిషత్ హై స్కూల్లో 1977 ఏడాది ఎస్ఎస్‌సి విద్యార్థులు. వారు 8వ తరగతి చదువుతున్నప్పుడు క్లాస్మేట్స్ అందరూ పిక్నిక్ వెళ్లారు. తరువాత ప్రతి సంవత్సరం పిక్నిక్‌కు వెళ్లేవారు. ఇంటర్మీడియట్ వేరు వేరు కళాశాలలో చదువుతున్నప్పటికీ అందరం ప్రతి సంవత్సరం కలిసి ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవాలని తీర్మానించుకున్నారు. అదేవిధంగా చదువులు పూర్తయి ఉద్యోగాలు వ్యాపారాలలో స్థిరపడినప్పటికీ ఇప్పటికీ వారి ఆత్మీయ సమ్మేళనం ఏ ఆటంకాలు లేకుండా జరుగుతున్నది. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లో ఎక్కడ ఉన్నప్పటికీ, ఎవరింట్లో శుభకార్యం జరిగినా అందరూ కలుస్తారు. అదేవిధంగా డిసెంబర్ మాసంలో సమ్మేళనానికి తప్పక హాజరు అయ్యేవారు. వారిలో కొందరు దురదృష్టవశాత్తు కాలం చేసినప్పటికీ వారి స్మృతులను గుర్తుకు తెచ్చుకుంటూ 47 ఏళ్లుగా ప్రతి సంవత్సరం అందరూ కలుసుకుంటూ ఉంటారు. దానిలో భాగంగా ఆదివారం 48వ సంవత్సరం అనకాపల్లి బొజ్జన్న కొండ వద్ద గల వివిజేఆర్ రిసార్ట్ లో ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఇప్పుడు అందరూ 60 సం.లు పైబడిన వారే. వీరిలో డి.సాయిబాబా అనకాపల్లి పౌర సంబంధాల అధికారిగా, వి.వి.రాజారావు విజయవాడ సైనిక సంక్షేమాధికారిగా, జె.డి. చక్రవర్తి హెడ్మాస్టర్‌గా పనిచేస్తున్నారు. జె.శ్రీనివాసరావు (జె.ఎస్.ఆర్) టెలిఫోన్ అధికారిగా, విశ్వనాథం ఏ.ఎస్.డబ్ల్యుఓ.గా పనిచేసి రిటైర్ అయ్యారు. కే.సత్యారావు, ఏ.బి.ప్రసాద్, పి.ప్రకాశం దొర, బి.అప్పలరాజు, ఏ.లక్ష్మణరావు, ఎస్.నరసింహమూర్తి తదితర మిత్రులందరికీ ఆత్మీయ సమ్మేళనంలో కలిసి గత స్మృతులు, కుటుంబ పరిస్థితుల గూర్చి చర్చించుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనం ఎందరికో స్ఫూర్తిగా నిలిచిందని డి పి ఆర్ ఓ సాయిబాబా తెలిపారు.

60 కేజీల గంజాయి పట్టివేత

విశాలాంధ్ర - హుకుంపేట: మన్య ప్రాంతాల నుంచి మైదాన ప్రాంతాలకు తరలిస్తున్న 60 కేజీల గంజాయితో పాటు ముగ్గురు అదుపులోకి తీసుకున్నాట్లు ఎస్ఐ సతీష్ కుమార్ తెలిపారు. దీనికి సంబందించిన వివరాలు ఈవిధంగా ఉన్నాయి. మండలంలోని దాలిగుమ్మడి గ్రామం లో వాహనాలు తనిఖీ కార్యక్రమం నిర్వహించగా హైద్రబాద్ చంద్రయా గుట్ట కి చెందిన మహామాద్ మస్ ఉద్దిన్, క్వాజా వాహబ్బాఉద్దిన్ నక్బందీన్, హరికుల సాయికుమార్ అనే వ్యక్తులు కలిగిన ఇనోవా కారు ఏపీ 09బీ ఎక్స్ 3141 నె%శీ%బర్ గల వాహనంలో గంజాయి మైదాన ప్రాంతాలకు తరలిస్తుండగా వాహన తని ఖీలో పట్టుకున్నామని తెలిపారు. గంజాయి తరలిస్తున్న నిందితుల వద్ద నుంచి మూడు సెల్ ఫోన్లు ల ను, కారును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుకున్న గంజాయి విలువ సూమారు రూ.1 లక్ష 20వే లు వరకు ఉంటుందని తెలిపారు. స్వాధీనం చేసుకున్న గంజాయితో పాటు

నిందుతులపై కేసు నమోదు చేశామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఏ ఎస్ ఐ కే లక్ష్మణరావు, ఏ ఎం దాస్, గాంధీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

విశాలాంధ్ర - హుకుంపేట: 12 ఎళ్లు కలసి ఒకే పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు 23 ఏళ్ల తరువాత కలుసుకోవటంతో సంతోషం వ్యక్తం చేశారు. స్థానిక మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో 1వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఒకే పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ కలయికతో సందడి వాతవారణం నెలకొంది. మొదటి సంవత్సరం నుంచి 10వ తరగతి వరకు కలసి చదువుకుని ఉన్నత చదువుకు మరో కళాశాలకు వెళ్లారు. కానీ ఈ విద్యార్థులకు 10వ తరగతి పూర్తి కాగానే గత తెదేపా ప్రభుత్వ హయాంలో హుకుంపేటలో కళాశాల ఏర్పాటు చేసింది. దీంతో విద్యార్థులు మళ్లి అదే తరగతి గదుల్లో ఇంటర్ రెండు సంవత్సరాలు చదివి మొత్తం 12 సంవత్సరాలు పూర్తిగా ఒకే పాఠశాలలో చదవటంతో పూర్వ విద్యార్థులు పాఠశాలను చూడగానే కన్నీటి పర్యవంతం అయ్యారు. పూర్వ విద్యార్థులకు పాఠశాల రావటంతో సందడి నెలకొంది.

జెడ్పీ పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర - రావికమతం: కొత్తకోట పెంటపాటి సూర్యారావు మెమోరియల్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 1968 - 1973 సంవత్సరాలకు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదటగా పరిచయ కార్యక్రమం అనంతరం గురువులను సన్మానించడం జరిగింది. మధ్యాహ్నం విందు భోజనాలు అనంతరం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం నాలుగు గంటలకు జాతీయగీతంతో ముగింపు కార్యక్రమం నిర్వహించబడింది. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్థలదాత పెంటపాటి రమణాజీ, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కుసుమంచి నాగేశ్వరరావు, హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ అడ్డూరు నానాజీ తదితరులు పాల్గొన్నారు.

శ్రీలతకి సెంచూరియన్ డాక్టరేట్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: సెంచూరియన్ యూనివర్సిటీ ఇంజనీరింగ్ ఈసీఈ విభాగ పరిశోధక విద్యార్థిని శ్రీలత గుండుపనేనికి ఆ యూనివర్సిటీ డాక్టరేట్ లభించింది. ఈ మేరకు జరిగిన సెంచూరియన్ స్నాతకోత్సవములో ఆ యూనివర్సిటీ ఛాన్సలర్ ఆచార్య జీఎస్ఎన్ రాజు చేతుల మీదుగా పిహెచ్ డీ పట్టా ను ఆమెకు అందజేశారు. శ్రీలత "డిజైన్ అండ్ అనాలసిస్ ఆఫ్ మైక్రో స్ట్రిప్ యాంటనాస్ ఫర్ బాడీ అప్లికేషన్స్" అనే అంశంపై పరిశోధన చేశారు. శ్రీలత ప్రస్తుతం ఏలూరు సి ఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్నారు. డాక్టరేట్ వచ్చిన సందర్భంగా శ్రీలతను పలువురు ఆచార్యులు పరిశోధకులు విద్యార్థులు అభినందించారు.

ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: క్రిస్మస్ పండుగని పురస్కరించుకుని కలెక్టర్ డా. ఎ .మల్లిఖార్జున జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. "యేసుక్రీస్తు" గొప్ప మహ నీయుడు, శాంతి దూత అని పేర్కొన్నారు. శత్రువులను మిత్రులుగా మార్చి, వారు శాంతి మార్గంలో పయనించేలా ప్రేమను చూపారన్నారు.

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: క్రిస్మస్ పండుగని పురస్కరించుకుని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పాడేరు ఐటిడిఎ పి. ఓ వి.అభిషేక్ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని క్రిస్టియన్ సోదర, సోదరీమణులు అందరూ క్రిస్మస్ వేడుకలను ఘనంగా, ఆనందోత్సాహల మధ్య జరుపుకోవాలని కోరారు.

సెయింట్ ఆన్స్ పాఠశాల యాజమాన్యం దందా

అడ్డగోలు నగదు దోపిడి

ప్రతీ చిన్నదానికి వసూలే లక్ష్యం

సాంస్కృతిక కార్యక్రమాల పేరుతో వేలకు వేలు దండుకుంటున్న వైనం

విశాలాంధ్ర - వి.మాడుగుల: ప్రభుత్వ నిబంధనలకు తూట్లు వేస్తూ, ధనార్జనే లక్ష్యంగా పెట్టుకొని విద్యార్థుల నుంచి వేలాది రూపాయలు వసూలు చేసే తీరును ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు అవలంబిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో, విద్యార్థుల నుంచి పట్టుమని 10 రూపాయలు వసూలు చేస్తే చాలు, ఆ పాఠశాల ఉద్యోగులపై దండయాత్రకు దిగే తల్లితండ్రులు, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అడ్డగోలు వసూలుకు పాల్పడుతున్నా లోలోపల మదన పడిపోతున్నారు తప్పితే అక్కడ జరుగుతున్న విషయాలపై నోరు మెదవలేని పరిస్థితిలో విద్యార్థులు తల్లిదండ్రులు ఉన్నారు. ప్రైవేటు పాఠశాలలో జరుగుతున్న తీరుపై ఎవరైనా గట్టిగా అక్కడ యాజమాన్యాన్ని ప్రశ్నిస్తే ఇక అంతే, అడిగిన వారి పిల్లలను కూడా టార్గెట్ చేస్తున్నారంటూ విమర్శలు ఉన్నాయి. దీనికి సంబంధించి పలువురు పిల్లల తల్లిదండ్రులు అందించిన వివరాలు పరిశీలిస్తే.. మాడుగుల కేంద్రంలో సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో భారీగా ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ, దానికి తగ్గ సౌకర్యాలు గాని (కనీసం విద్యార్థులకు తాగునీటి సౌకర్యం), విద్యా బోధన జరగటం లేదని పిల్లలు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫీజులు వసూలు చేయడంతో పాటు సౌకర్యాలు కల్పనలో కూడా అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన పరిస్థితి ఉంది. అయితే తమ పిల్లలకు విద్యాబోధన అందించే ఉపాధ్యాయుల వివరాలు పట్టికను పొందుపరచాల్సిన పరిస్థితి ఉంది. ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు స్థాయి నుంచి అన్ని సబ్జెక్టులకు సంబంధించిన ఉపాధ్యాయుల వివరాల పట్టికను అందరికీ తెలిసే విధంగా పొందుపరుస్తారు. కానీ ప్రైవేటు పాఠశాలలో మాత్రం ఉపాధ్యాయుల వివ రాలు పొందుపరచటానికి నిరాకరిస్తున్న పరిస్థితి ఉంది. తక్కువ జీతాలకు ఉపాధ్యాయులను నియమించి వారి ద్వారా తమ పిల్లలకు విద్యాబోధన అందిస్తున్నారని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. ఇంత జరుగుతున్న మండల విద్యాశాఖ అధికారుల పర్యావేక్షణ లేకపోవడంపై పలు అనుమానాలను వ్యక్తపరుస్తున్నారు. పేరెంట్స్ సమావేశం కూడా నిర్వహించే పరిస్థితి లేకుం డా పోయిందని ఆరోపిస్తున్నారు. పైగా ఫీజుల విషయమై తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా పిల్లలపై ఒత్తిడి తీసుకొస్తున్నారని, ఈ పద్ధతి సరికాదని ఎన్నిసార్లు యాజ మాన్యం దృష్టిలో పెట్టిన, మళ్లీ అదే తీరు కొనసాగిస్తున్న పరిస్థితి నెలకొందని అంటున్నారు. ఫూర్ పండింగ్ పేరుతో వసూలు చేయించిన నగదు ఎక్కడికి పోతుందో అర్థం కావడం లేదు. ఫీజు కట్టకపోతే బయట నిలబెట్టి ఇబ్బందులు పెట్టిన పరిస్థితులు అనేక సందర్భాల్లో లేకపో లేదు. ఇదిలా ఉంటే ప్రతీ ఏటా క్రిస్మస్ సందర్భంగా సెయింట్ ఆన్స్ పాఠశాలలో ఎంతో ఘనంగా నిర్వహించే క్రిస్మస్ వేడుకలను యాజమాన్యం వారి సొంత నిధులతో చేయాల్సి ఉండగా, దానికి విరుద్ధంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించేందుకు వెయ్యి నుంచి 3వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నారని వాపోతున్నారు.

పిల్లలు ప్రోగ్రాంలో పాల్గొనేందుకు నగదు చెల్లించినప్పటికీ, రెండు నిమిషాల పాటు పాటకి స్టేజ్ పైకి 15, 20 మంది పిల్లలను ఒకే సారి ఎక్కించి డాన్స్ వేయిస్తున్నారు. అంటే రెండు నిమిషాల డాన్స్‌కి 20 నుంచి 30 వేల వరకు ఖర్చు అవుతుందా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. కాగా విద్యార్థులను తరలించే వాహనాల్లో సైతం అనుభవంతో పాటు పెద్ద తరహాగా ఉండి హెవీ లైసెన్స్ కలిగిన డ్రైవర్స్‌ని నియమించి, వాహనాలకు ఇరువైపులా పిల్లల ఫోటోస్ వేయించాల్సి ఉంది. అంతేకాకుండా పరిమితికి మించి పిల్లలతో వాహనాలలో ప్రయాణించరాదని నిబంధనలు ఉన్నప్పటికీ, దాన్ని పెడచెవిన పెట్టి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

ఓఎస్‌జీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - ఆనందపురం: ఓఎస్‌జీ ఫౌండేషన్, వెంపాడ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యా శ్రీ బ్లడ్ బ్యాంక్ సహకారంతో ఆదివారం ఆనందపురం మండలం గంభీరం పంచాయతీ ఆర్టీవో ఆఫీస్ హైవే రోడ్డు ఓఎస్‌జి ఆర్య స్టూడియో వద్ద మెగా రక్తదానం శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరానికి స్థానికులు విద్యార్థులు వచ్చి స్వచ్ఛందంగా 29 మంది రక్తదానం చేశారు. ఓ ఎస్‌జి ఫౌండేషన్‌కి ఇది 33వ రక్తదానం శిబిరం కాగా ఇప్పటి వరకు గతంలో 1823 యూనిట్లు సేకరించారు.

ఈరోజు రక్తదాన శిబిరంతో కలిపి 1852కి చేరుకుంది. ఈ రక్తదానం శిబిరాల్లో సేకరించిన రక్తాన్ని శుద్ధి చేసి రోడ్డు ప్రమాదాలు గుండె సంబంధిత వ్యాధులు క్యాన్సర్ పేషెంట్లకు తలసేమియా పిల్లలకు ఇస్తామని ఓఎస్‌జి ఫౌండేషన్ శివ దళాయి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయశ్రీ బ్లడ్ బ్యాంక్ బృందం, ఓ ఎస్ జి ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ ఉమామహేశ్వర్, సెక్రటరీ చంద్ర శేఖర్, సురేష్, ఆర్య భాస్కర్, పండు, సునీల్, గోవింద్, వెంపాడ వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

93, 94 వార్డుల వైసీపీ ముఖ్య నాయకుల సమావేశం

విశాలాంధ్ర - పెందుర్తి: జీవీఎంసీ 93, 94 వార్డుల అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సమావేశం నాయుడు తోట వేదిక ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగింది. రెండు వార్డులకు చెందిన పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు నాయకులు పాల్గొని పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. వచ్చే ఎన్నికల్లో పెందుర్తి నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించే అంశాలపై ముఖ్యంగా చర్చించారు. అలాగే పంచ గ్రామాల సమస్యపైనా నాయకులు చర్చించారు. పంచ గ్రామాలలో ఇళ్ల మరమ్మతులకు అవకాశం కల్పించే అంశాన్నిఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేయాలని తీర్మానించారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధిని ప్రజలకు వివరించి వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి

మరోసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను సమాయత్త పరచాలని నాయకులు నిర్ణయించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలందరూ జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని ఇప్పటికే నిర్ణయించారని పేర్కొన్నారు.

ఆదాయం ఘనం, అభివృద్ధి శూన్యం

ఇది చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ దుస్థితి

విశాలాంధ్ర - చోడవరం: మూడు దశాబ్దాలు దాటినా అనకాపల్లి జిల్లా చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదు అని ప్రజా సంఘాలు, ప్రయాణీకులు ఆరోపిస్తు న్నారు. 1991లో ప్రారంభం అయిన చోడవరం కాంప్లెక్స్ కు ఇప్పటి వరకు మూడుసార్లు మాత్రమే మరమ్మత్తులు చేసి, మమ అనిపించేశారు. కాంప్లెక్స్ పరిధిలో సుమారు 28 షాపులు నుండి నెలవారి అద్దెలు రూపంలో ఎనిమిది లక్షలు వస్తున్నను, ప్రయాణీకుల కు కనీస సౌకర్యాలు కల్పించడంలో అదికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోణలున్నాయి. మూడు జిల్లాల్లో గల ఆరు డిపోల నుండి వచ్చి వెళ్ళే ఆర్టీసి బస్సుల్లో వేలాది మంది ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు పలువురు నిత్యం ప్రయాణిస్తున్నట్లు ఆర్టీసీ కంట్రోల్ రూమ్ లో చెబుతున్నారు. శిధలావస్థలో నెట్టుకొస్తూ, ఆదాయ మంతా రిపేర్లకే సరిపెడు తున్నారని, దుకాణాల ఒప్పంద కిస్తీ గడిచిపోయినా, బహిరంగ టెండర్లు పిలవకుండా, పాత కాలపు అద్దెలకే పాతవారికే కట్టబెడుతున్నారనే బహిరంగ విమర్శలు వినపడుతున్నాయి. త్రాగు నీరు, రన్నింగ్ నీరు లేక మూత్రశాల నుండి దుర్గంధంతో అంటు వ్యాధులు వ్యాపిస్తున్నాయి. ఇప్పటికైనా ఆర్టీసి ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, ప్రయాణీకులకు కనీస సౌకర్యాలు కల్పించవలసిందిగా కోరుతున్నారు.

దమ్ముంటే మంత్రి అమర్ అనకాపల్లిలో పోటీచేసి గెలవాలి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: దమ్ముంటే మంత్రి అమర్ అనకాపల్లిలో పోటీ చేసి గెలవాలని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త పీ లా గోవింద సత్యనారాయణ సవాల్ విసిరారు. ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సైకో జగన్ రెడ్డికి మిగిలింది వందరోజులేనని ఓటమి భయంతోనే జగన్ రెడ్డి ఎమ్మెల్యేలనులను బదిలీ చేస్తున్నాడని అన్నారు. ప్రజలు మార్చాలసింది వైకాపా ఎమ్మెల్యేలను కాదు జగన్ మోహన్ రెడ్డినే అని అన్నారు. 2024లో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయం అని అన్నారు. ఒకచోట ప్రజాధనాన్ని దోచుకున్న వైకాపా ఎమ్మెల్యేలు ఇతర చోటకు వెళ్తే మంచోళ్ళు అయిపోతారా? అని



ప్రశ్నించారు. టీడీపీ అధికారంలోకి రాగానే పేదల తొలగించిన పించన్లను పునరుద్దరిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మళ్ళ సురేంద్ర, తలారి లక్ష్మి ప్రసాద్, మధుపాడ నరసింగరావు, మోయ్యా నూకరాజు, ఆళ్ళ జగన్, కరణం కోటి తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలకు చర్చిలు ముస్తాబు

విశాలాంధ్ర - రావికమతం: క్రిస్మస్ పండగ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లోని చర్చిలు విద్యుత్ కాంతులలో మెరిసిపోతున్నాయి. ఈ నెల 25న క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రీస్తు సోదరులు వారం రోజుల నుంచీ గ్రామాలలో ప్రార్ధనలు చేస్తూ ప్రదర్శనలు చేస్తున్నారు.

క్రిస్మస్ తాత, క్రిస్మస్ ట్రీ వంటి ఆకర్షణలతో ఆకట్టుకుంటూ పాటలు పాడుతూ క్రీస్తును ఆరాధిస్తున్నారు. చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు చేస్తున్నారు. రావికమతంలో ఒక క్రీస్తు సోదరుని ఇంట్లో ఏర్పాటు చేసిన శాల పలువురిని ఆకర్షించింది.

కణమాంలో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలంలో కణమాం గ్రామంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. దీనిలో భాగంగా చిన్నారులు పలు ప్రదర్శనలు చేశారు. మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర రాము మాట్లాడుతూ క్రీస్తు సేవలను కొనియాడారు. క్రీస్తు అందరికీ శాంతి సందేశం అందించారని అన్నారు. కార్యక్రమంలో శ్యామ్ డేవిడ్, పాస్టర్ జీఎస్ ప్రశాంత్ కుమార్, మార్కెట్ చైర్మన్ ఎర్ర రాము, పినిశెట్టి సింహాచలం నాయుడు, గనిశెట్టి అప్పలసూరి పాల్గొన్నారు.

పలు రైళ్లు రద్దు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖపట్నం కోరాపుట్టు ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ రైలును జనవరి 1 నుంచి 5వ తేదీ వరకు రద్దయింది. అలాగే కోరాపుట్టు నుంచి విశాఖపట్నం వచ్చే ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ కూడా జనవరి 2 నుంచి 6వ తేదీ వరకు రద్దయింది. రూర్కెల్ జగదల్‌పూర్ రైలు జనవరి 1 నుంచి 6వ తేదీ వరకు, అలాగే జగదల్‌పూర్ రూర్కెలా రైలు రద్దయింది. హౌరా జగదల్‌పూర్ సమలేశ్వరి ఎక్స్‌ప్రెస్ జనవరి 2 నుంచి 6వ తేదీ వరకు, అలాగే జగదల్‌పూర్ హౌరా రైలు కూడా రద్దయినట్టు సీనియర్ వాల్తేరు రైల్వే కమర్షియల్ సీనియర్ మేనేజర్ ఎకే త్రిపాఠి తెలిపారు.

ఇద్దరిపై అట్రాసిటీ కేసు

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలం బందేపురం గ్రామంలో గత నెల 21న దళితుడు దండేటి అప్పన్న(58) ను కులం పేరుతో దూషించి, అసభ్యకరంగా ప్రవర్తించిన వాజిగని పైడ్నాయుడు,



సుంకరి పైడి నాయుడుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిక్ కేస్ నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే... బందెపురం గ్రామంలో సిమెంట్ రోడ్లు కాలవలు నిర్మించడానికి గ్రామ పంచాయతీ పెద్దలు అప్పగించారు. దీని కోసమే అప్పన్న ఇసుక, సిమెంట్, పిక్క వేసి పనులు మొదలు పెదుతుండగా.. స్థానిక సర్పంచ్ భర్త అడ్డుపడి నువ్వు చేయటానికి వీలు లేదు నేనే అన్ని అభివృద్ధి పనులు చేస్తాను అన్నారు. దీనికి అప్పన్న తనకు మెటీరియల్ అయిన ఖర్చు ఇచ్చి పని మొదలు పెట్టు అని పెద్దల సమక్షంలో ఒప్పందం కుదుర్చుకున్నారు. పెద్దల సమక్షంలో ఒప్పుకున్న వాజుగని పైరునాయుడు సొమ్ము ఇవ్వకుండా కులం పేరుతో దూషించడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం ఏసిపి ఎంక్వయిరీకి రావడం జరిగింది. వీళ్ళతో ప్రాణహాని ఉందని అప్పన్న ప్రాణ రక్షణ కల్పించమని పోలీసులను ఆశ్రయించాడు.

పర్యాటకుల కార్లు ఢీ

ఇద్దరికి గాయాలు

విశాలాంధ్ర - దుంబ్రిగుడ: మండలంలోని అరకు పాడేరు ప్రధాన రహదారి నారంజ వలస జాతీయ రహదారిలో టూరిస్టు కార్లు ఢీకొన్న సంఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. చాపరాయి జలపాతాన్ని తిలకించి అరకు వైపు వెళ్తున్న కారును అరుకు నుంచి పాడేరు వైపు వెళ్తున్న కారు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో వారిని స్థానికులు అరకులోయ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కారుకు బెలూన్లు ఉండడంతో మిగిలిన పర్యాటకులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

జగన్ రెడ్డికి లోకేష్‌ను చూస్తే భయం పట్టుకుంది : బుద్ధ నాగజగదీష్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర ముగింపు సభకు 5 లక్షల పైబడి సంఖ్యలో ప్రజలు పాల్గొనడంతో తాడేపల్లి పిల్లికి భయం పట్టుకుందని జగన్ రెడ్డికి బానిసగా పనిచేస్తున్న సిఐడి అధికారులతో లోకేష్ ను అక్రమంగా అరెస్టు చేయడానికి ప్రయత్నాలను హైకోర్టు సిఐడి కి బ్రేకులు వేసిందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు సిఐడి చర్యలపై విరుచుకుపడ్డారు. సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెట్టిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకూడదని, అరెస్టులు చేయొద్దని సుప్రీం కోర్ట్ చెప్పినప్పటికీ కూడా జగన్ రెడ్డి ఆదేశాలతో ఎన్నారై యాష్ ను లుక్ యట్ నోటీసులు ఇచ్చి శంషాబాద్ విమానాశ్రయములో అక్రమంగా అరెస్టు చేసి గుంటూరుకు తరలించడంపై కోర్టు మొట్టికాయలు వేసిందని 41 నోటీస్ ఇచ్చి విచారణ చేయాలని ఆదేశాలతో విడుదల చేశారని, గతంలో హైకోర్టు జడ్జిలు పై సోషల్ మీడియాలో పత్రికల్లో విమర్శలు చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని చెప్పినప్పటికీ ఇంతవరకు ముఖ్యమైన వారిని రాష్ట్రంలోనే తిరుగుతున్న పట్టించుకోలేని సిఐడి అధికారులు ప్రతి చిన్నదానికి కేసులు పెట్టడం,వేధించడం పరిపాటైపోయిందని నాగ జగదీష్ ఘాటుగా విమర్శించారు. అవినీతి కేసుల్లో 16 నెలలు జైలు జీవితం గడిపిన జగన్ రెడ్డి ప్రత్యర్థులను నావలే జైల్లో ఉంచాలని కక్షపూరితంగా చంద్రబాబు నాయుడు పై తెలుగుదేశం పార్టీ నాయకులు పైన అక్రమ కేసులు పెట్టి జైల్లో ఉంచుతున్నారని రాజ్యాంగబద్ధంగా, ప్రజాస్వామ్యంగా, ప్రతిపక్షాలను ఎదుర్కోలేక ఓటమి భయంతో అరాచక పాలన సాగిస్తున్నారని, ఈ ప్రభుత్వాన్ని గద్దింపడానికి ఇప్పటికే ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చారని, ఈ ప్రభుత్వం పై ప్రభుత్వ ఉద్యోగులు ఇప్పటికే ఉద్యమ బాట పట్టారని ఇక సాగనంపడమే తరువాయని నాగ జగదీష్ జోష్యం చెప్పారు. ఎన్నికల్లో ఎన్ని పార్టీలు కలిసి వచ్చిన మాకు భయం లేదని చెప్పిన వైసీపీ నాయకులు తెలుగుదేశం జనసేన కూటమి చూసి భయపడుతున్నారని, ఎన్నికల్లో పోటీ చేయడానికి విముఖతను చూపుతున్నారని, అధికార పార్టీకి కొమ్ముకాస్తున్న అధికారులను ప్రతిపక్షంలో ఉన్న వాళ్ళు హెచ్చరించడం సర్వసాధారణమని,ఇలాంటి హెచ్చరికలకే తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాలతో సిఐడి అధికారులు లోకేష్ ను అరెస్టు చేయాలని పాపం ఉబలాటం పడుతున్నారని, నారా లోకేష్ నాయకత్వాన్ని తాడేపల్లి ప్యాలెస్ గుర్తించిందని, ఇప్పుడు లోకేష్ టార్గెట్ ను చేసి అతన్ని ఎలాగైనా జైల్లో పెట్టాలని చూస్తున్న దానిపై తెలుగుదేశం పార్టీ పోరాటాలను ఉధృతం చేస్తామని ఈ నియంతకు బుద్ధి చెప్పే రోజుల దగ్గర పడ్డాయని నాగ జగదీష్ అన్నారు. విలేకరుల సమావేశంలో పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుర్రం నూకరాజు జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రేసుపూడి రమణ జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి విల్లూరి రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సభ్యుల ఆత్మీయ కలయిక

విశాలాంధ్ర - చోడవరం : సంక్షేమ సంఘం కార్యవర్గం మరియు సంఘ గౌరవ సభ్యులు అందరూ చోడవరం బానయ్య కోనేరు పద్మశాలి సంఘం బిల్డింగ్ నందు ఆదివారం సభ్యుల ఆత్మీయ సమావేశం నిర్వించారు. ఈ సమావేశంలో చోడవరం పద్మశాలీ కుల సంఘ సభ్యులు అందరూ సమావేశం అయి కుల పెద్దలతో కలిసి కుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఇందులో బాగంగా ప్రతీ రోజు సంఘం భవనం నందు సంఘం సభ్యులు అందరూ సమావేశం అవుటకు గాను మరియు ప్రతీ ఆదివారం తప్పని సరిగా సభ్యులు అందరూ సంఘం భవనంలో ఉదయం 10 గం" నుండి 12 గం" వరకు సమావేశం అయ్యి సంఘం అభివృద్ధి కి మరియు సంఘ భవనం అభివృద్ధి కొరకు పలువురి సలహాలు తీసుకొని అభివృద్ధి కార్యక్రమం చేయుటకు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం అధ్యక్షుడు పప్పు రాజు, ఉపాధ్యక్షుడు చప్పా కొండలరావులు మాట్లాడుతూ ఇక నుంచి పద్మశాలీ కుల సభ్యుల మధ్య ఐక్యతను తీసుకువచ్చి పద్మశాలీ పేదల సంక్షేమం కోసం కృషి చేసి వారిని అభివృద్ధి వైపు నడిపిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం నిర్వహణ

విశాలాంధ్ర - పెదగంట్యాడ : రక్తదాన శిబిరం నిర్వహించిన లక్కీ అమర్ స్థానిక పిలకవానిపాలెంలో లక్కీఅమర్ స్కూల్‌లో ఈ రోజు జరిగిన వందే భారత్ బ్లడ్ బ్యాంక్ శిబిరం లక్కీఅమర్ స్కూల్ డైరెక్టర్ ఎ.వాసుదేవరావు నిర్వహించారు. ఇంత వరకు 8 బ్లడ్‌బ్యాంక్ క్యాంప్లు నిర్వహించి 267 యూనిట్ల సేకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా డిప్యూటీ డీఈవో ఎ.గౌరీ శంకర్ జివిస్సా అధ్యక్షుడు భాస్కర్, వందే భారత్ బ్లడ్ సెంటర్ వినోద్ బాలు, మదర్ థెరిస్సా వ్యవస్థాపకుడు జాగరపు శ్రీను, గంధం శ్రీను పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గోని 50 యూనిట్ల రక్తం ఇచ్చారు. ఈ కార్యక్రమం ను విజయవంత చేసినందుకు లక్కీ అమర్ స్కూల్ డైరెక్టర్ ఎ.వాసుదేవరావు అభినందిస్తు సర్టిఫికేట్లు అందజేసారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

విశాలాంధ్ర - అచ్యుతాపురం : బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని యలమంచిలి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు అన్నారు. మండల కిసానమోర్చా అధ్యక్షులుగా అవసోమవారం గ్రామం చెందిన మొటూరు సత్తిబాబుకు ఆయన ఆదివారం నియామక పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు సతిష్ రాజు, గోంతిన భక్తసాయిరాం, రాజాన రాజు, కూంద్రపు నాయుడుబాబు, మేరుగు కాసు బాబు, మల్ల కాశేశ్వరరావు పాల్గొన్నారు.

జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులుగా పద్మనాభం వాసి

విశాలాంధ్ర - పద్మనాభం : పద్మనాభ మండలానికి చెందిన జలగడుగుల. శ్రీనివాసరావు జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సభ్యులుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఎస్సీ, ఎస్టీ అభ్యు న్నతకై కృషి చేస్తానని ఇంతటి చక్కటి అవకాశం ఇచ్చిన ప్రభుత్వానికి నా యొక్క కృతజ్ఞతలు అని తెలియజేశారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

విశాలాంధ్ర - రాంబిల్లి : ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనంలోనే ఉంటాయి. తాము చదువుకునే రోజులు చేసే అల్లరి స్నేహితుల కోసం చేసే ఫైటింగ్లు వారితో కలిసి ఆడిన ఆటలు చిన్న చిన్న గ్యాంగ్?లు అవన్నీ ఓ మధురమైన క్షణాలు. మళ్లీ అవన్నీ గుర్తు చేసుకుంటూ 60 సంవత్సరాల ప్రాయంలో కూడా వారంతా కలుసుకుని ఆనందంగా గడిపారు. మునగపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకి చెందిన 1978-79 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 44సంవత్సరాల తరువాత ఆహ్లాద కర ప్రాంతమైన రాంబిల్లి మండలం పంచదార్ల గ్రామంలో గల అతి ప్రాచీన పుణ్యక్షేత్రమైన శ్రీ ఉమా ధర్మలింగేశ్వర స్వామి వారి ఆలయం వద్ద ఆదివారం నాడు కలుసుకున్నారు. తమిళనాడులో గల సవేత యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ చదరం శివాజీ ఇదే బ్యాచ్ కి చెందడంతో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని తమ స్నేహితులతో చిన్ననాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఆరోగ్యానికి సంబంధించి పలు జాగ్రత్తకరమైన విషయాలు చెప్పారు.

అంగన్వాడీ సమ్మె 13వ రోజు ఒంటి కాలిమీద వినూత్న నిరసన

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ చేస్తున్న నిరవధిక సమ్మె 13వ రోజుకు చేరు కుంది. జీవీఎంసీ వద్ద జరుగుతున్న ధర్నా ఒంటి కాలిమీద నిలిచి వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ శిబిరంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఆర్ కే యస్ వి కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ సమస్యలను పరిష్కరించకుండా బలవంతంగా తాళాలు బద్దలు కొట్టడం ఎంతవరకు సమంజసం అన్నారు. మంత్రులు మాట్లాడుతూ "జీతాలు పెంచం" అని ప్రకటిస్తున్నారు.ప్రజల సమస్యలు పరిష్కరించ లేని మంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉండే ప్రజసంగా లన్నీ సంపూర్ణ మద్దతుని మనకు ప్రకటించారు. అంగనవాడీలు ఎంతో ఐక్యంగా, పట్టుదలగా 13 రోజుల నుండి పోరాడుతున్నారని విజయం సాధించే విధుల్లోకి వెలతామన్నరు. అధికారులు ఉద్యోగాలు తొలగిస్తామని బెదిరిస్తున్నరని అంగన్వాడీలు తలచుకుంటే ఈ ప్రభు త్వాన్ని తొలగిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా శిభిరానికి సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్టియు , ఐద్వా, పిఓడబ్ల్యు, వీరమహిళ, విద్యార్థి యువజన లాయర్స్ తదితర సంఘాలు మద్దతు తెలియజేసారు. యూనియన్ అధ్యక్షులు వై.తులసి, ఇందిరా, ఈశ్వరమ్మ, రత్నం, వెంకట లక్ష్మి, శోభారాణి, నాగేశ్వరి, ఉమ, శ్రీదేవి శ్యామల రాజేశ్వరి అంగన్వాడి టీచర్స్, ఆయాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అగ్రి కల్చరల్ ప్రాజెక్టలు పరిశీలన

విశాలాంధ్ర - చీడికాడ : మండలం లోని ఖండివరం గ్రామంలో ఉంటున్న శ్రీకాకుళం నైరా కాలేజీకి చెందిన బిఎస్సి అగ్రి కల్చరల్ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థినులు షైక్ రిజ్వానా ఎన్ లలిత వై పుష్ప సాయి జి కావ్య జె దీపికావాణిలను రావేప్ ఎక్స్పిరియన్స్ ప్రోగ్రాం కార్యక్రమంలో భాగంగా కాలేజీ అసోసియేట్ డీన్ శ్రీనివాసరావు తమ సిబ్బందితో వచ్చి విద్యార్థులు చేసిన ప్రాజెక్టలు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారితో చర్చించి సంతృప్తి వ్యక్తం చేశారు రైతులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఆర్ స్వామిరోయ్ ప్రొఫీసర్‌లు కిషోర్ కుమార్ ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూతని అందించాలి

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక చేయూతనందించాలని, పక్కా గృహం మంజూరు చేయాలని జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పెద్ద మట్ట పల్లి పంచాయితీ పెద్ద మట్ట పల్లి గ్రామ%శీ%లో పండ చిరంజీవికి చెందినఇల్లూ పూర్తిగా కాలి పోవడంతో ఆదివారం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బాధిత చిరంజీవి కుటుంబాన్ని పరామర్శించా రు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీమండలకార్య దర్శి బురక కన్నా రావు, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సవలం రాజేంద్ర ప్రసాద్, నియోజక వర్గం వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత...భారీగా నగదు స్వాధీనం

ఏఎస్పీ ప్రతాప్ శివకిషోర్

విశాలాంధ్ర - చింతపల్లి : ఇప్పటి వరకు మన్యంలో కనీవినీ ఎరుగని రీతిలో గంజాయి పట్టివేతతో పాటు భారీగా నగదు స్వాధీనం చేసుకున్న ఘటన అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలంలో చోటు చేసుకుంది. చింతపల్లి ఎ.ఎస్.పి ప్రతాప్ శివ కిషోర్ అందించిన వివరాల ప్రకారం ఈనెల 23న లోతుగెడ్డ వంతెన మీదుగా మైదాన ప్రాంతానికి గంజాయి తరలిస్తున్నట్లుగా అన్నవరం ఎస్సై రామకృష్ణకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఆయన తన సిబ్బందితో లోతుగెడ్డ వంతెన వద్ద మాటు వేశారని, ఉదయం ఐదు గంటల ప్రాంతంలో ద్విచక్ర వాహనంపై అటుగా వచ్చిన ఒక వ్యక్తి పోలీసులను చూసి ద్విచక్ర వాహనాన్ని వెనక్కు తిప్పి పారిపోయేందుకు ప్రయత్నం చేయడాన్ని గమనించిన పోలీసులు ఆయనను వెంబడించి పట్టుకున్నారని ,ఆయన వద్ద ఉన్న బ్యాగు తనిఖీ చేయగా అందులో 23 లక్షల 50 వేల నగదు, రెండు లిక్విడ్ గంజాయి ప్యాకెట్లు లభించాయని, పట్టుబడిన వ్యక్తి జి.మాడుగుల మండలం అలగం గ్రామానికి చెందిన ఉలంగి రాజారావుగా గుర్తించామన్నారు. ఈ వ్యక్తి చాలా కాలంగా చింతపల్లి మండలం సిరిపురం గ్రామానికి చెందిన రాజు అనే వ్యక్తి సహాయంతో గంజాయి వ్యాపారం కొనసాగిస్తున్నట్లు తెలిసిందన్నారు. విచారణలో భాగంగా రాజారావును ఆయన గ్రామమైన అలగం వెళ్లి అతని ఇంటిలో తనిఖీ చేయగా అక్కడ ఆరు లిక్విడ్ గంజాయి ప్యాకెట్లు లిక్విడ్ గంజాయి తయారు చేసేందుకు ఉపయోగించే యంత్రం ఉన్నట్లుగా గుర్తించామన్నారు. వాటిని స్వాధీనం చేసుకొని ముద్దాయిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నామన్నారు. ఇప్పటివరకు పట్టుబడిన గంజాయి కేసులలో అధిక మొత్తంలో నగదు పట్టు పడడం ఇదే ప్రథమమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ రమేష్, అన్నవరం ఎస్సై రామకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విజయవంతంగా వికసిత్ సంకల్ప యాత్ర

విశాలాంధ్ర - చింతూరు : వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నాలుగవ రోజు మోతుగూడెం గ్రామ పంచాయతీ మరియు తులసిపాక గ్రామ పంచాయతీ లో నిర్వహించడం జరిగింది. నాలుగు మండలాల వికసిత్ భారత్ సంకల్ప యాత్ర సోడి రమేష్, నోముల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు తులసి పాక గ్రామ పంచాయతీ సర్పంచి కారం కన్నారావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. వికసిత్ భారత సంకల్పయాత్రకు ముఖ్య అతిథులుగా విచ్చేసినటు వంటి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి నోముల రామారావు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య అదేవిధంగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు చిట్టిబాబు ఈ రోజు తులసిపాక గ్రామంలో జల్జీవన్ మిషన్స్ ద్వారా రెండు లక్షల రూపాయలతో ఇంటింటికి నీటి కొళాయి సదుపాయం కల్పించింది నరేంద్ర మోడీ అని పేర్కొన్నారు. అదే విధంగా సిమెంట్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టడం జరిగింది. అదే విధంగా కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా నిర్మించినటు వంటి అతి సుందరమైనటువంటి ఏకలవ్య మోడల్ స్కూల్స్ సుమారుగా సుమారుగా తొమ్మిది కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టడం జరిగింది ఈరోజు ప్రతి ఒక్క గ్రామంలో మోడీ గారు అధికారంలో వచ్చినప్పటినుండి గ్రామపంచాయతీలకు సుమారుగా వందకి 90 రూపాయలు కేంద్ర ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి జరిగిచ్చటం తులసిపాక మరియు మోతుగూడెం గ్రామపంచాయతీలో పిఎం కిసాన్ అర్హులైనటు వంటి సుమారుగా 500 మంది రైతులకు సంవత్సరానికి ఆరువేల రూపాయలు చొప్పున కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ నుంచి సహాయం అందించడం జరుగుతుంది స్వచ్ఛభారత్ ద్వారా ప్రతి గ్రామంలో అర్హులైనటువంటి ప్రతి ఒక్కరికి మరుగుదొడ్డి నిర్మాణాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులుగా రమణమూర్తి మండల సీనియర్ నాయకులు అయినటువంటి కట్టమత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం జన్మదినం పురస్కరించుకొని క్రికెట్ లీగ్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - గోపాలపట్నం : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని విశాఖ పశ్చిమ నియోజకవర్గంలోని క్రీడాకారుల కోరిక మేరకు ఏర్పాటు చేసిన విశాఖ వెస్ట్ క్రికెట్ లీగ్ పోటీలు ఆదివారం వైభవంగా ప్రారంభం అయ్యాయి. స్థానిక 89వ వార్డు చంద్రనగర్ గ్రౌండ్లో తొలి మ్యాచ్ 92 వ వార్డు ఇండియన్ స్టార్స్ క్రేజీ బాయ్స్ టీములు మధ్య జరిగే క్రికెట్ మ్యాచ్‌ను జీఎంసి కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు ప్రభుత్వం అన్నిరంగాల్లో అధిక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. క్రీడాకారులందరూ క్రమశిక్షణతో పోటీల్లో పాల్గొనాలని ఆయన హితవు పలికారు. అనంతరం జీఎంసి కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు, క్రీడాకారులు పరిచయం చేసుకుని టాస్ వేసి నాయకులందరితో కలిసి క్రికెట్ మ్యాచ్ ప్రారంభించారు. క్రికెట్ టీమ్‌లో ఉత్సాహంగా ఆడి మంచి బహుమతులు గెలుచుకొని రాబోయే ఎన్నికల్లో యూత్ అంతా పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆదారి ఆనంద్ కుమార్ మద్దతు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 92 వ వార్డు అధ్యక్షులు గొర్లె అప్పలస్వామి నాయుడు, 91 వ వార్డు అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, వూటపల్లి గోవిందు, వల్లంకి ప్రేమ్ కుమార్, సురేష్, తుంపాల బాబురావు, మండల పార్టీ ప్రెసిడెంట్లు, జెసిఎస్ క్లస్టర్ కన్వీనర్లు, వార్డు అధ్యక్షులు, సచివాలయం కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు, జే సి ఎస్ సైన్యం, సోషల్ మీడియా కోఆర్డినేటర్స్, యువత, క్రీడాకారులు పాల్గొన్నారు.

నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు పంపిణీ

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : జిల్లా గాజువాక నియోజకవర్గం స్టీల్ ప్లాంట్ ఆఫీసులో జరిగిన ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం నూతన కమిటీ నియామక కార్యక్రమంలో ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు మొల్లి రమణ బాబు మరియు ఏఐటీయూసీ వ్యవస్థాపక అధ్యక్షులు డి.ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని, ఈరోజు ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘంలో జాయిన్ అయినటువంటి నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు మరియు ఐడి కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రమణబాబు మాట్లాడుతూ బీసీలకు ఉన్నటువంటి రాయితీలు సకాలంలో ఏర్పాటు చేయాలని, బీసీలకు తగు న్యాయం చేసి స్థానికంగా ఉన్నటువంటి నాయకులకు మాత్రమే ఎమ్మెల్యే టికెట్లు ఏర్పాటు చేయాలని, బీసీలకు ఏ పార్టీ అయితే ప్రాధాన్యతస్తుందో రేపు జరగబోయే 2024 ఎలక్షన్లో వారికి మాత్రమే రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి బీసీ లందరూ ఒక తాటిపైకి వచ్చి మద్దతు తెలుపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాల కార్యదర్శి పిల్లల శంకర్, ప్రధాన కార్యదర్శి కృష్ణం నాయుడు, విశాఖ జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ప్రసాద్, పెందుర్తి నియోజకవర్గం అధ్యక్షులు ఇస్సరపు వెంకట్రావు, నూతన కమిటీ సభ్యులు రమేష్, తాటికొండ అర్జున్ రావు, బండయ్య ,శివకోటి, సాయి, తులసీదాస్, సుబ్బరాజ్ మరియు గాజువాక పట్టణ అధ్యక్షులు డి.గణేష్, పశ్చిమ నియోజకవర్గం అధ్యక్షులు వి అప్పలరాజు మరియు బీసీ నాయకులు పాల్గొన్నారు.

అయోధ్య భవ్య రామ మందిరం అక్షింతలు పంపిణీ

విశాలాంధ్ర - భీమిలి : ఈ రోజు భీమునిపట్నం మండలం కృష్ణంరాజుపేట గ్రామం రామాలయం నుండి మండలంలో ఉన్నటువంటి జైశ్రీరామ్ రామ మందిరములు 1. తాటితూరు 2. టీ నగరపాలెం 3. తాళ్లవలస 4. రేఖవాణి పాలెం 5. మూలకొద్దు 6. చెప్పాడ.7. అన్నవరం 8. నాగమయ్యపాలెం 9. అమ్మనాము 10. బోడమెట్ల పాలెం 11. దాకమర్రి 12. మజ్జి పేట 13. మజ్జివలస 14. లక్ష్మీపురం 15. నారాయణ రాజుపేట 16. సింగన్న బంధ 17. మద్దిల పేట తదితర గ్రామాల లోని రామ మందిరములకు ఈరోజు అయోధ్య రామ అక్షంతలు చేర్చడం జరుగుతుంది... తదుపరి రామ మందిరంలో రోజుకు ఒక గంట హరే రామ హరే కృష్ణ భజన కార్యక్రమం చేయించడం జరుగుతుంది.... తదుపరి అక్షంతలను గ్రామంలోని ప్రతి గృహానికి చేర్చడం జరుగుతుంది... ఎంతటి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన విశ్వహిందూ పరిషత్ కమిటీ వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు.

క్షత్రియ పరిషత్ నూతన కార్యవర్గ ఎన్నిక

విశాలాంధ్ర - నర్సీపట్నం : క్షత్రియ పరిషత్ నర్సీపట్నం వన సమారాధన మాకవరపాలెం మండలం గిడుతూరు గ్రామంలో ఆది వారం జరిగింది. ఈ కార్యక్రమంలో క్షత్రియ పరిషత్ నర్సీపట్నం నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గణపతిరాజు సూర్య బంగారాజు, కార్యదర్శిగా బుద్ధ రాజు చక్రపాణి రాజు, ట్రెజరర్ గా జంపన నాగేంద్ర రాజు, గౌరవ అధ్యక్షులుగా మాజీ డిసిసిబి చైర్మన్ సాగి రామచంద్ర రాజు, వైస్ ప్రెసిడెంట్ సాగి సత్యనారాయణ రాజు మరియు ఇతర కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

గిరిజన కుటుంబాలకు నిత్యవసర వస్తువులు వితరణ

విశాలాంధ్ర - చింతూరు : భారత్ వికాస్ పరిషత్ (విజయవాడ) ఎస్ కే సి ట్రస్ట్ వారి సౌజన్యంతో, చింతూరు సేవాభారతి వారి ఆధ్వర్యంలో, చింతూరు మండలంలోని ఎర్రగొండపాకల మరియు కూన వరం మండలం లోని టేకులొద్ధి కొండరెడ్డి గిరిజన కుటుంబాలకు. స్టెయిన్ లెస్ స్టీల్ సామాగ్రి, నిత్యావసర వస్తువులు సబ్బులు, దువ్వెన,అద్దం, బొట్టు బిళ్ళలు, కాటుక,రిబ్బన్లు. ఇవన్నీ కూడా ప్యాక్ చేసి కిట్టు రూపంలో అందజేయబడినవి. 120 కిట్లు వితరణ చేయడం జరిగింది. మరియు వీటితో పాటుగా పిల్లలకు పనికి వచ్చే కొన్ని దుస్తులు, నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్, వేరు శనగ పప్పు ఉండలు వితరణ చేయడం జరిగింది. ఈ వితరణ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ (విజయవాడ) అధ్యక్షులు ప్రసాద్, కార్యదర్శి వెంకటరమణ, ఫైనాన్స్ సెక్రటరీ జగదీష్ గుప్తా, రామయ్య, మాధవ్, చింతూరు సేవాభారతి వైద్యులు డాక్టర్ గంగాధర ప్రసాద్ పాల్గొన్నారు.

అడవిఅగ్రహారంలో వికసిత్ భారత్ కార్యక్రమం

విశాలాంధ్ర - చీడికాడ : మండలం లోని అడవిఅగ్రహారం గ్రామంలో సర్పంచ్ సలాది ధనలక్ష్మి గంగశేషు ఆధ్వర్యంలో ఆదివారం వికసిత్ భారత్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా అధికారులు ప్రధానమంత్రి మోడీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు అందించిన పదిహేడు రకాల పథకాలు గురించి ప్రజలకు చదివి వినిపించారు ఈకార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ఆనంద్ గంటా మత్సరాజు సలాది సన్యాసిరావు సలాది సత్యరావు వాలంటీర్లు వెలిగి సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించాలి.. కీర్తి ప్రతిష్టలు సాధించాలి

ఆయుర్వేద వనమూలిక వైద్యులు జమాల్ ఖాన్

విశాలాంధ్ర - చింతూరు : క్రీడల్లో రాణించాలి గ్రామానికి దేశానికి కీర్తి ప్రతిష్టలు సాధించాలని ఆటల్లోనే ఆరోగ్యం దాగి ఉందని ప్రముఖ ఆయుర్వేద వనమూలిక వైద్యులు జమాల్ ఖాన్ యువత ఉద్దేశించి మాట్లాడినారు. సకీనా మెమోరియల్ క్రికెట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జమాల్ ఖాన్ మాట్లాడుతూ నేటి యువకులు అనేక రకాల దురలవాట్లకు లోన్ అవుతూ ఇటు సమాజానికి అటు కుటుంబానికి తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న నేపథ్యంలో ఇటువంటి క్రీడా కార్యక్రమాలు వారిలో మంచి అలవాట్లను మరియు క్రీడా స్ఫూర్తిని నింపి దేశానికి గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలను తీసుకు వచ్చేందుకు దోహదపడతాయన్నారు. రోజురోజుకి బాల్యంలో పిల్లలకు ఆటల దూరమై అనారోగ్య పాలవుతూ ఆయుష్ తగ్గిపోతుందని ఆటలు పిల్లల్లో మంచి ఆరోగ్యాన్ని కలిగించే విధంగా ఉండేవని కేవలం విద్య మాత్రమే కాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకునే ఆటలు ఆడాలని అన్నారు. యువతను ప్రోత్సహించాలని ప్రోత్సహకాలు ప్రతి ఒక్కరూ తన వంతు సహాయంగా ఉన్నదాంట్లో ఎంతో కొంత సహాయ సహకారాలు అందిస్తూ యువతను ముందుకు నడపాలని రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన ఆనందకరమైన భావితరాలను అందించాల్సిన కనీస బాధ్యత నేటితరంపై ఉందన్నారు. తన వంతు సహాయంగా యువకులు కోరిన వెంటనే వారికి ఆర్థికంగా క్రీడా సామాగ్రి రూపేనా అందజేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం వివిధ రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు క్రీడలపై మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అమల. చింతూరు ఎస్సై శ్రీనివాస్. కాంగ్రెస్ సీనియర్ నాయకులు అహమ్మద్ అలీ. సిపిఎం మండల కార్యదర్శి సేసం సురేష్. ఎర్రం శెట్టి శ్రీనివాసరావు. తెలుగుదేశం నాయకులు ఏం డి. జహంగీర్. మల్లెల్లి వెంకటేశ్వరరావు. వైసిపి నాయకులు రామలింగారెడ్డి. జనసేన మండలాధ్యక్షులు మడివి రాజు మెమోరియల్ షకీనా సన్స్ అక్బర్. శోకత్ అలీ. హసన్ అలీ. తదితరులు పాల్గొన్నారు.